TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 92 | 14 బుధవారం అక్టోబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

హాస్టళ్లకు సరుకుల సరఫరా స్థానిక వెండర్లకే ఇవ్వాలి

- హాస్టళ్ల సరకుల సరఫరాకు పీఎంయూ టెండర్లు రద్దు చేయాలని హరీశ్‌రావు డిమాండ్
- స్థానిక వెండర్ల ద్వారానే డీపీసీ పద్ధతిలో సరకులు అందించాలని సూచన

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు సరకుల సరఫరా చేసే విధానంపై మాజీ మంత్రి, బీఆర్ ఎస్ నేత హరీశ్‌రావు ప్రభు త్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సం దర్భంగంచుకోని పక్షంలో, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఏజెన్సీలోని కానిస్టేబుల్ పోస్టుల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి:

కవిత డిమాండ్..!

- ప్రభుత్వం జారీ చేసిన 2026 పోలీస్ నోటిఫికేషన్‌పై కవిత అభ్యంతరం
- ఈ నిర్ణయంతో గిరిజన యువత 400లకు పైగా పోస్టులు కోల్పోతారని ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి



తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాల్లోని కానిస్టేబుల్ పోస్టుల్లో షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ)కు 75 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆమె కోరారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1988లో జారీ చేసిన జీవో 109, తెలంగాణ ఏర్పడిన తర్వాత 2018లో విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ 49 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లోని కానిస్టేబుల్ ఉద్యోగాల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని కవిత పేర్కొన్నారు. అయితే, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవల జారీ చేసిన 2026 పోలీస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో ఈ నిబంధనను అమలు చేయలేదని ఆమె ఆరోపించారు. దీనివల్ల ఆదివాసీ, గిరిజన యువత కానిస్టేబుల్ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు.గతంలో 2015, 2018, 2022 సంవత్సరాల్లో విడుదలైన కానిస్టేబుల్ నోటిఫికేషన్లలో ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీ, గిరిజన యువతకు 75 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని గుర్తుచేశారు. ...మిగతా 2 లో...

ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణ.. కేంద్రం, ఈసీకి

సుప్రీంకోర్టు నోటీసులు..!

- ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణపై సుప్రీంకోర్టు నోటీసులు
- కేంద్రం, ఎన్నికల సంఘం సమాధానాలు ఇవ్వాలని ఆదేశం
- తదుపరి విచారణ నవంబర్ 2న జరిగే అవకాశం
- 2023 చట్టంలోని సెక్షన్ 16ను సవాల్ చేసిన ఏడీఆర్
- రక్షణ వల్ల జవాబుదారీతనం తగ్గుతుందని ఏడీఆర్ వాదన



ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ), ఇతర ఎన్నికల కమిషనర్లకు చట్టం ద్వారా కల్పించిన విస్తృత న్యాయ పరమైన రక్షణను సవాలు చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు మంగళవారం కేంద్ర ప్రభుత్వానికి, భారత ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఈ రక్షణ రాజ్యాంగంలోని సమానత్వ హక్కు, భావప్రకటన స్వేచ్ఛకు సంబంధించిన నిబంధనలకు విరుద్ధమని 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్' (ఏడీఆర్) తన పిటిషన్‌లో పేర్కొంది.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై స్పందించింది. కేంద్రం, ఎన్నికల సంఘం తమ సమాధానాలను సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 2న చేపట్టే అవకాశం ఉంది. ...మిగతా 2 లో...

కరెంట్, నీళ్లు ఇవ్వలేరు కానీ.. బుల్లెట్ ట్రైన్లు గురించి మాట్లాడుతున్నారు

- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత సబితా ఇంద్రారెడ్డి తీవ్ర విమర్శలు
- బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ ఖరారు కాకుండానే భూసేకరణ చట్టవిరుద్ధమని ఆరోపణ
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వేల ఎకరాలు బలవంతంగా లాక్కుంటున్నారని ధ్వజం

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కుంటోందించారు. కేంద్ర ప్రభుత్వం ఇంకా అలైన్‌మెంట్ ఖరారు చేయని బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం భూసేకర్ట్రా, బుల్లెట్ ట్రైన్ రూట్ మ్యాప్ ఇంకా ఖరారు కాలేదని, అలాంటప్పుడు బహదూర్ గూడలో పోలీసుల రక్షణతో రైతుల భూములను ఎందుకు తీసుకున్నారని సబిత ప్రశ్నించారు. ...మిగతా 2 లో...

ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?:

కాంగ్రెస్‌పై కిషన్ రెడ్డి ఆగ్రహం

- ప్రజాస్వామ్య హక్కులపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందన్న కిషన్ రెడ్డి
- ఢిల్లీలో కాంగ్రెస్ నిరసనలను అడ్డుకోవడం లేదన్న కేంద్ర మంత్రి
- తెలంగాణలో బీజేపీ నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని ఆరోపణ

ప్రజాస్వామ్య హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు స్వేచ్ఛగా నిరసనలు చేస్తుంటే అనుమతిస్తున్నామని, కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం బీజేపీ నేతల నిరసనలను ఉక్కుపాదంతో అణచివేస్తున్నారని ఆయన ఆరోపించారు.తెలంగాణలో రైతుల సమస్యలు, పోలీసు నియామకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వంటి ప్రజా సమస్యలపై నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో సహా పలువురు నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రధాని మోదీని, ఎన్నికల సంఘాన్ని, న్యాయవ్యవస్థను, సైన్యాన్ని విమర్శిస్తున్నా ఆయన హక్కులను కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ అడ్డుకోలేదని స్పష్టం చేశారు.ఢిల్లీలో కాంగ్రెస్ నేతలకు ఉన్న ప్రజాస్వామ్య హక్కులు... తెలంగాణలోని బీజేపీ నేతలకు ఎందుకు ఉండవు? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుంటే సరిపోదని, అధికారంలో ఉన్నప్పుడు దానిని ఆచరించాలని హితవు పలికారు. 1975లో ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష నేతలను జైళ్లలో పెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దని ఆయన గుర్తుచేశారు.

విదేశీ శక్తులతో కలిసి కమ్యూనిస్టుల కుట్ర

- కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని కిషన్ రెడ్డి ఆరోపణ
- వారి ధర్నాల వల్లే ఢిల్లీ మార్కెట్లు దెబ్బతిన్నాయని వ్యాఖ్య
- పండుగ సీజన్‌లో చిన్న వ్యాపారులను నష్టపరుస్తున్నారన్న కేంద్రమంత్రి



దేశంలో అరాచకం సృష్టించేందుకు కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీలు విదేశీ శక్తులతో కలిసి కుట్ర పన్నుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీలో నిరసనల పేరుతో ఈ పార్టీలు ఉద్దేశపూర్వకంగా దేశ ఆర్థిక వ్యవస్థను, శాంతిభద్రతలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి... కమ్యూనిస్టుల పాత్రపై ప్రత్యేకంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాంగ్రెస్, కమ్యూనిస్టులు చేస్తున్న ధర్నాల వల్ల ఢిల్లీ మార్కెట్ పూర్తిగా దెబ్బతింది. దసరా, దీపావళి వంటి పండుగ సీజన్‌లో చిన్న దుకాణదారులు సరుకులు తెచ్చుకోలేని దుస్థితిని కల్పించారు. కుట్రపూరితంగా ఢిల్లీ ప్రజల జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తూ వ్యాపారుల పొట్ట కొడుతున్నారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తన స్థాయిని మరిచి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. తమకు అనుకూలంగా తీర్పులు రాలేదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా గద్దె దిగమనడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని కిషన్ రెడ్డి దుయ్యబట్టారు. ప్రభుత్వంపై విమర్శలు చేయడంలో తప్పులేదని, కానీ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేలా వ్యవహరించడం దారుణమని ఆయన పేర్కొన్నారు.

ఇంద్రకీలాద్రిపై తమిళనాడు సీఎం విజయ్..

కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు



- విజయవాడ ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకున్న సీఎం విజయ్
- ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన విజయ్
- ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం విజయవాడలో పర్యటించారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన ఆయన, ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకోగా, పండితులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు.విజయ్ ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి రాష్ట్రానికి రావడంతో విజయవాడ నగరంలో కోలాహలం నెలకొంది. ఆయన రాకను తెలుసుకున్న అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో గన్నవరం విమానాశ్రయానికి తరలివచ్చారు. ఆయన కాన్వాయ్‌ను అనుసరిస్తూ అభిమానులు తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు.

నిరసనకారులను విడదీసే కుట్ర.. కేంద్రంపై అభిజిత్ దీపే తీవ్ర ఆరోపణలు

- నిరసనల విషయంలో ప్రభుత్వం ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోందని ఆరోపణ
- ఉద్యమకారుల మధ్య అనుమానాలు సృష్టించి విడదీసే ప్రయత్నం



...మిగతా 2 లో...

సొంత పార్టీ సీఎంకు రాహుల్ గాంధీ ఇచ్చే గౌరవం ఇదేనా.. డీకే తోపులాటపై బీజేపీ సెటైర్లు!

- ఢిల్లీ నిరసనలో సీఎం శివకుమార్‌కు ఎదురైన తోపులాట
- రాహుల్ భద్రతా సిబ్బంది ఆయనను పక్కకు నెట్టినట్లు ఆరోపణలు
- ఘటనపై కాంగ్రెస్ నాయకత్వాన్ని ప్రశ్నించిన బీజేపీ

ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన నిరసన ర్యాలీలో కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌కు ఎదురైన చేదు అనుభవంపై బీజేపీ విమ ర్శలు గుప్పి పార్టీ ముఖ్యమంత్రికే ఆ పార్టీలో గౌరవం దక్కడం లేదని ఎద్దేవా చేసింది.బీజేపీ అధికారిక 'ఎక్స్' ఖాతాలో ఈ ఘటనకు సంబంధించిన వీడియోను పోస్టు చేసింది. ...మిగతా 2 లో...

TGTEL/26/A5513 వార్త దీపిక

సుప్రీంకోర్టు నోటీసులు..!

మొదటిపేజీ తరువాయి

అసలు వివాదం ఏంటి? 2023లో తీసుకొచ్చిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టంలోని సెక్షన్ 16 ఈ వివాదానికి కేంద్రంగా ఉంది. ఈ నిబంధన ప్రకారం.. ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా లేదా ఎన్నికల కమిషనర్‌గా పనిచేసిన వ్యక్తి, తన అధికారిక విధుల నిర్వహణలో లేదా విధులు నిర్వహిస్తున్నట్లు భావించి చేసిన చర్యలు, మాట్లాడిన మాటలకు సంబంధించి ఆయనపై సివిల్, క్రిమినల్ కేసులను కోర్టులు స్వీకరించకూడదు. ఇప్పటికే కొనసాగుతున్న అలాంటి కేసులను కూడా కొనసాగించకూడదని ఈ సెక్షన్ పేర్కొంటోంది. ఈ రక్షణ విధుల్లో ఉన్నవారికే కాకుండా, గతంలో ఆ పదవుల్లో పనిచేసినవారికీ వర్తిస్తుంది. అయితే, ఈ నిబంధన రాజ్యాంగబద్ధతనే ఏడీఆర్ సవాలు చేసింది. ఏడీఆర్ అభ్యంతరాలేంటి? సెక్షన్ 16 రాజ్యాంగంలోని ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కు, ఆర్టికల్ 19లోని స్వేచ్ఛకు సంబంధించిన హక్కులను ఉల్లంఘిస్తోందని ఏడీఆర్ వాదిస్తోంది. ఎన్నికల కమిషనర్లకు ఇంత విస్తృత రక్షణ కల్పించడం వల్ల వారి చర్యలపై జవాబుదారీతనం తగ్గుతుందని పిటిషన్‌లో పేర్కొంది. అధికార దుర్వినియోగం లేదా అవినీతికి సంబంధించిన ఆరోపణలపై న్యాయపరమైన పరిశీలనకు అడ్డంకులు ఏర్పడే అవకాశం ఉందని అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎన్నికల సంఘం అధికారాలపైనా మరో పిటిషన్ ఎన్నికల సంఘం పనితీరు, దాని అధికారాల వినియోగంపై కూడా సుప్రీంకోర్టులో వేర్వేరు పిటిషన్లు విచారణకు వస్తున్నాయి. ప్రస్తుత సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల సంఘానికి చెందిన అధికారాలను వ్యక్తిగతంగా వినియోగించగలరా లేదా ఆ సంస్థ తరఫున ఏకపక్షంగా వ్యవహరించగలరా అనే అంశంపై దాఖలైన మరో పిటిషన్‌పై కూడా అక్టోబర్ 5న ధర్మాసనం కేంద్రానికి, ఎన్నికల సంఘానికి, ముగ్గురు ఎన్నికల కమిషనర్లకు నోటీసులు జారీ చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల నిర్వహణపై పర్యవేక్షణ, ఆదేశాలు, నియంత్రణాధికారాలు ఎన్నికల సంఘం అనే సంస్థకు ఉంటాయని పిటిషనర్ వాదించారు. ఈ అధికారాలను సీఈసీ ఒక్కరే వినియోగించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపైనా సుప్రీంకోర్టు స్పందన కోరింది. సీఈసీ నియామక చట్టంపైనా భేదాభిప్రాయం 2023 చట్టంలో సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని (సీజేఐ) తొలగించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపైనా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. సెప్టెంబర్ 23న ఈ అంశంపై విచారణ జరిపిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. జస్టిస్ దీపాంకర్ దత్తా ఈ కేసును రాజ్యాంగ ధర్మాసనానికి పంపాల్సిన అవసరం లేదని అభిప్రాయపడగా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ మాత్రం ఇందులో రాజ్యాంగపరమైన కీలక ప్రశ్నలు ఉన్నాయని పేర్కొని విస్తృత ధర్మాసనానికి పంపాలని సూచించారు. దీంతో ఈ అంశాన్ని రాజ్యాంగ ధర్మాసనానికి అప్పగించాలా వద్దా అనే విషయాన్ని పరిశీలించేందుకు కేసు పత్రాలను సీజేఐ సూర్యకాంత్ ముందుంచాలని ఇద్దరు న్యాయమూర్తులు ఆదేశించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 2023 చట్టం ప్రకారం, నియామక కమిటీలో ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ప్రధానమంత్రి నామినేట్ చేసే కేంద్ర మంత్రివర్గ సభ్యుడు ఉంటారు. అంతకుముందు, 2023 మార్చిలో అనూప్ బరణ్వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఏర్పాటులో ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేతతో పాటు సీజేఐ కూడా కమిటీలో ఉండాలని పేర్కొంది. ఎన్నికల కమిషనర్లకు కల్పించిన న్యాయపరమైన రక్షణ, వారి అధికారాల వినియోగం, నియామక విధానం వంటి అంశాలు ఇప్పుడు సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్నాయి. ఈ పిటిషన్లపై వెలువడే తీర్పులు ఎన్నికల సంఘం స్వతంత్రత, జవాబుదారీతనానికి సంబంధించిన చర్చలో కీలకంగా మారనున్నాయి.

స్థానిక పోరుకు సిద్ధమవుతున్న ఏపీ.. గెజిట్ రాగానే షెడ్యూల్ ప్రకటిస్తాం: ఎస్ఈసీ పునేఠా


ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ త్వరలో విడుదల

గెజిట్ నోటిఫికేషన్ల తర్వాతే ప్రకటన అంటున్న ఎస్ఈసీ పునేఠా

50 శాతం పరిమితికి లోబడే రిజర్వేషన్లను ఖరారు చేసిన ప్రభుత్వం

బీసీలకు 34 శాతం కోటా పెంపు ఉత్తర్వులను కొట్టివేసిన హైకోర్టు

ప్రభుత్వ పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు



ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. సంబంధిత ప్రభుత్వ శాఖలు గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేసిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా మంగళవారం స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం తమ సంసిద్ధతను తెలియజేసిన తర్వాత ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళతామని ఆయన తెలిపారు. నేడు ఆయన 20 రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఎన్నికల నిర్వహణపై చర్చించారు.సమావేశం అనంతరం పునేఠా మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికలను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. సున్నితమైన, అత్యంత సున్నితమైన ప్రాంతాలలో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. పోటీ చేసే అభ్యర్థులకు తగిన భద్రత కల్పించాలని రాజకీయ పార్టీలు కోరినట్లు ఆయన వెల్లడించారు. అభ్యర్థులకు కుల ధ్రువీకరణ పత్రాలను సకాలంలో జారీ చేయడంతో సహా పలు కీలక సూచనలను పార్టీల ప్రతినిధులు తమకు అందజేశారని పునేఠా వివరించారు. 50% కోటాకు లోబడే రిజర్వేషన్లు రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్లలో మేయర్, 106 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో ఛైర్‌పర్సన్ పదవులకు ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళా రిజర్వేషన్లను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ రిజర్వేషన్ల కేటాయింపులో భాగంగా మంగళగిరి–తాడేపల్లి మేయర్ పదవిని ఎస్టీకి, కర్నూలు (మహిళ), రాజమహేంద్రవరం (జనరల్) పదవులను ఎస్సీలకు కేటాయించారు. కాకినాడ (మహిళ), మచిలీపట్నం (మహిళ), ఏలూరు (జనరల్), అనంతపురం (జనరల్), చిత్తూరు (జనరల్) మేయర్ స్థానాలను బీసీలకు రిజర్వ్ చేశారు. విజయనగరం, శ్రీకాకుళం, గుంటూరు, కడప, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) మేయర్ పదవులను మహిళా (జనరల్) కేటగిరీ కింద రిజర్వ్ చేశారు. తిరుపతి, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు మేయర్ స్థానాలు అన్‌రిజర్వ్‌డ్‌గా మిగిలాయి. రాష్ట్రంలోని 13 ప్రధాన మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డుల వారీగా ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళలకు సీట్ల రిజర్వేషన్లను ఖరారు చేస్తూ మున్సిపల్ పరిపాలన కమిషనర్, డైరెక్టర్ పి. సంపత్ కుమార్ అధికారిక నోటిఫికేషన్ జారీ చేశారు. కోర్టు తీర్పులతో మారిన సమీకరణాలు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేయడంతో, మొత్తం రిజర్వేషన్లను 50 శాతానికే పరిమితం చేయాల్సి వచ్చింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదని హైకోర్టు అక్టోబర్ 1న ఇచ్చిన తీర్పులో స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, అక్కడ కూడా ప్రభుత్వానికి నిరాశే ఎదురైంది. అక్టోబర్ 9న రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. బీసీ కోటాను పెంచడానికి ప్రభుత్వం ఆధారపడిన డేటా, ముఖ్యంగా 'యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే'పై అత్యున్నత న్యాయస్థానం సందేహాలు వ్యక్తం చేసింది.2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 34 శాతానికి పెంచుతామని చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కీలక హామీ ఇచ్చింది. గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఆగస్టు 18న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. అయితే, కోర్టు తీర్పుల నేపథ్యంలో ఈ హామీ అమలుకు ఆటంకం ఏర్పడింది. ప్రస్తుతం 50 శాతం పరిమితికి లోబడే ప్రభుత్వం రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేయడంతో, ఎన్నికల నిర్వహణకు అడ్డంకులు తొలగిపోయాయి. ఎస్ఈసీ అధికారిక ప్రకటన కోసం సర్వత్రా ఆసక్తి నెలకొంది.

చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

మహనీయుల విగ్రహాల పరిరక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

ఐలమ్మ జయంతోత్సవ కమిటీ కన్వీనర్ నిమ్మటూరి సాయికృష్ణ డిమాండ్

వార్త దీపిక న్యూస్ :

తెలంగాణ వీరనారి, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక, రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మెదక్ పట్టణ నడిబొడ్డున ధ్వంసం చేసిన దుండగులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని చాకలి ఐలమ్మ జయంతోత్సవ కమిటీ కన్వీనర్ నిమ్మటూరి సాయికృష్ణ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం నాటి భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థపై ధైర్యంగా పోరాడిన చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. అలాంటి మహనీయురాలి విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయడం అత్యంత హేయమైన, అమానవీయ చర్య అని తీవ్రంగా ఖండించారు. ఇది కేవలం ఒక విగ్రహంపై జరిగిన దాడి మాత్రమే కాదని, తెలంగాణ పోరాట చరిత్రపై, మహిళా ఆత్మగౌరవంపై, బడుగు బలహీన వర్గాల మనోభావాలపై జరిగిన దాడిగా భావించాలని పేర్కొన్నారు.సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, హక్కేయడం ద్వారా వారి ఆశయాలను చెరిపివేయలేరని, ప్రజల హృదయాల్లో వారి స్థానం ఎప్పటికీ చెక్కుచెదరదని అన్నారు.ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి, విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా కఠినంగా శిక్షించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలోని మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించడంతో పాటు, విగ్రహాలను ధ్వంసం చేసే వారిపై కఠిన శిక్షలు విధించేలా ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చాకలి ఐలమ్మ చూపిన పోరాట స్ఫూర్తి, ఆత్మగౌరవ మార్గం నేటి తరానికి ఆదర్శమని, ఆమె ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిమ్మటూరి సాయికృష్ణ పిలుపునిచ్చారు.

మండల స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆకుల నరసన్న పటేల్

వార్త దీపిక న్యూస్

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పటేల్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సేవలు, వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సమావేశంలో చర్చించారు. గ్రామాల అభివృద్ధికి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ షర్మిల, తహసీల్దార్ నర్సింగరావు, ఎంపీడీవో అశోక్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



నిరసనకారులను విడదీసే కుట్ర.. కేంద్రంపై అభిజిత్ దీపే తీవ్ర ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నియామకానికి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటాన్ని నీరుగార్చేందుకు, వివిధ నిరసన బృందాల పట్ల వివక్షాపూరితంగా వ్యవహరిస్తూ వారి మధ్య అపనమ్మకాన్ని, అనుమానాలను రేకెత్తిస్తోందని ఆయన విమర్శించారు.గతంలో సీజేపీ నిరసనకు అనుమతి లభించినప్పుడు, కొందరు తమను బీజేపీ అనుకూల వ్యక్తులుగా చిత్రీకరిస్తూ కుట్ర సిద్ధాంతాలను ప్రచారం చేశారని ఆయన గుర్తు చేశారు. నిన్న ఇండియా కూటమి భారీ నిరసన చేపట్టిన నేపథ్యంలో, అక్టోబర్ 10న తమపై ప్రయోగించిన ఉక్కుపాదాన్ని ప్రభుత్వం వారిపై ప్రయోగించలేదని ఆయన వివరించారు. "ప్రజలను ఒకరిపై ఒకరిని ఉసిగొల్పడమే ఈ ప్రభుత్వ విధానం. ఒక నిరసనను అనుమతించి, మరొకదాన్ని అణిచివేయడం ద్వారా ఒకే లక్ష్యం కోసం పోరాడుతున్న వర్గాల మధ్య అనుమానాలకు ఆస్కారం కల్పిస్తున్నారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కుట్రపూరిత వ్యూహం వెనుక ఉన్న అంతరార్థాన్ని ప్రతిఒక్కరూ గ్రహించాలని అభిజిత్ దీప్కే కోరారు. "నేడు ఒకరికి అనుమతినిచ్చి, మరొకరిని అణిచివేస్తే ప్రభుత్వం, రేపు దానికి భిన్నంగా వ్యవహరించవచ్చు. అధికారాన్ని ప్రశ్నించడం మానేసి, నిరసనకారులు తమలో తామే కలహించుకునేలా చేయడమే పాలకుల అంతిమ లక్ష్యం" అని ఆయన విశ్లేషించారు. తప్పుడు ప్రచారాలను, కుట్ర సిద్ధాంతాలను నమ్మి విడిపోవద్దని, అంతర్గత విభేదాల ఉచ్చులో పడవద్దని ఆయన ప్రజలకు, వివిధ నిరసన బృందాలకు విజ్ఞప్తి చేశారు. "మనమంతా ఏకతాటిపై నిలబడాల్సిన సమయం ఆసన్నమైంది. మన పోరాటం జ్ఞానేశ్ కుమార్ నియామకంపై, ఆయనను వెనకేసుకొస్తున్న వ్యవస్థపైనే అన్న విషయాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ విస్మరించకూడదు" అని ఆయన స్పష్టం చేశారు.

సొంత పార్టీ సీఎంకు రాహుల్ గాంధీ ఇచ్చే గౌరవం ఇదేనా?.. డీకే తోపులాటపై బీజేపీ సెటైర్లు!

మొదటిపేజీ తరువాయి

నిరసనలో పాల్గొనేందుకు వచ్చిన శివకుమార్.. కెటిల్ నుంచి వెలువడిన ఆవిరిలా మాయమయ్యారని వ్యంగ్యంగా వ్యాఖ్యానించింది. ముఖ్యమంత్రికి రాహుల్ గాంధీ ఇచ్చే గౌరవం ఇదేనా? మర్యాద లేదు.. పట్టింపు లేదు.. కాంగ్రెస్ శైలిలో అవమానించడమేనని విమర్శించింది. కన్నడిగుల ఆత్మగౌరవం ఎక్కడ? కర్ణాటక బీజేపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే బీవై విజయేంద్ర కూడా ఈ ఘటనపై స్పందించారు. రాష్ట్రంలో ఏమైనా మాట్లాడుకోవచ్చని, కానీ పార్టీ అధిష్ఠానం వద్ద ఎంత గౌరవం దక్కుతుందో ప్రపంచానికే తెలుసంటూ శివకుమార్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధిష్ఠానానికి శివకుమార్ ఎంత అవసరమో తమకు సంబంధం లేదన్నారు. అయితే ముఖ్యమంత్రి పదవిలో ఉన్న కన్నడిగుడికి అవమానం జరిగితే అది కన్నడిగుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని పేర్కొన్నారు. ఈ విషయంలో అధిష్ఠానికి తన ఆత్మగౌరవం గురించి చెప్పే ధైర్యం శివకుమార్‌కు ఉందా? అని ప్రశ్నించారు. భద్రతా విధుల్లో భాగమే: పరమేశ్వర మరోవైపు, ఈ ఘటనపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి జి.పరమేశ్వర స్పందించారు. నిరసనలు, భారీ జనసమూహాల సమయంలో భద్రతా ఏర్పాట్లను నిర్వహించడం కష్టమని చెప్పారు. గతంలో తాను పాల్గొన్న నిరసనల్లోనూ ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యాయని తెలిపారు. రాహుల్ గాంధీ భద్రత చూసే సిబ్బందికి ఆయనకు రక్షణ కల్పించడమే ప్రధాన బాధ్యతని పరమేశ్వర వివరించారు. అనుమతి లేని వ్యక్తులు ఆయన వద్దకు రాకుండా చూడటం భద్రతా విధానంలో భాగమన్నారు. అదే సమయంలో సీఎం శివకుమార్ అక్కడికి రావడంతో జనసందోహంలో ఆయనను కొంతమేర పక్కకు నెట్టారని తెలిపారు. ముఖ్యమంత్రికి ప్రోటోకాల్ ప్రకారం ప్రత్యేక గౌరవం ఉన్నప్పటికీ, భద్రతా సిబ్బంది తాము రక్షించాల్సిన వ్యక్తి భద్రతకే ప్రాధాన్యమిస్తారని స్పష్టం చేశారు.

ఏజెన్సీలోని కానిస్టేబుల్ పోస్టుల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి: కవిత డిమాండ్..!

మొదటిపేజీ తరువాయి

కానీ, 2026 నోటిఫికేషన్‌లో ఎందుకు అమలు చేయడం లేదని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ నిర్ణయంతో ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని గిరిజన యువత 400కు పైగా కానిస్టేబుల్ పోస్టులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.హోంమంత్రిత్వ శాఖను కూడా పర్యవేక్షిస్తున్న రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, 2026 కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో అవసరమైన సవరణలు చేసి ఆదివాసీ, గిరిజన యువతకు పూర్తి న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

కరెంట్, నీళ్లు ఇవ్వలేరు కానీ.. బుల్లెట్ ట్రైన్లు గురించి మాట్లాడుతున్నారు: సబితా ఇంద్రారెడ్డి

మొదటిపేజీ తరువాయి



ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాలను ప్రభుత్వం అనవసరంగా సేకరిస్తోందని, సీఎం రేవంత్ రెడ్డికి ఇంత భూదాహం ఎందుకో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులను పంటలు వేయవద్దని సలహా ఇస్తోందని... కనీసం కరెంట్, సాగు, తాగునీరు కూడా అందించలేని దుస్థితిలో ఉందని ఆమె విమర్శించారు. మెట్రో టెండర్లు రద్దు చేసిన ప్రభుత్వం ఇప్పుడు బుల్లెట్ ట్రైన్ల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.కొత్వాల్‌గూడ నుంచి కొడంగల్‌కు కొత్త రహదారి అవసరం ఏముందని నిలదీశారు. భూములు అమ్మి పాలన చేయాలని ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. నాదర్‌గూల్‌లోని ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, భూసేకరణ ఒత్తిడితో కొడంగల్ నియోజకవర్గంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇలాంటి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఆమె హితవు పలికారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

కబ్జాకు గురైన నాలా..!

అక్రమించిన స్థలాన్ని కాపాడాలి

కాపాడాల్సిన అధికారులు అక్రమార్కులకు తొత్తు

చట్టాలు ఉన్నోళ్లకా..లేనోళ్లకా..!

తాండూర్, అక్టోబర్ 13, వార్త దీపిక న్యూస్ :

తాండూరు పట్టణంలో ప్రధాన నాళాల పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా మారింది. పట్టణ ప్రజలను కొరత ముప్పు నుంచి రక్షణగా కావాల్సిన ప్రధాన నాళాలు అక్రమ కబ్జాలకు గురి అవుతున్న అధికార యంత్రాంగం యంత్రాంగం చూద్దాం చూస్తున్నారు. నేషనల్ హైవేపై రోడ్డు పనుల్లో భాగంగా కబ్జాకు గురైన నాలా వద్ద అధికారులు కల్వర్టు నిర్మించడంపై స్థానికులు మండిపడుతున్నారు. తాండూర్– కొడంగల్ ప్రధాన రహదారి వెంబడి ప్రధాన నాళాలు పూర్తిగా కబ్జాదారుల చేతుల్లో నలిగిపోతుంది. నాలా ఆక్రమణల విషయంలో మున్సిపల్ ఇరిగేషన్ రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపమే కబ్జాదారులకు వరంగా మారింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, తాండూర్ మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించాలి. కొడంగల్ రోడ్డు లోని నాలాను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలపై సమగ్ర సర్వే జరిపి కబ్జాలను తొలగించి నాలాను పునరుద్ధరించాలని ప్రజాసంఘాలు గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి.

ప్రయాణీకుల సమస్యలు పరిషరిస్తాం

డిఫో మేనేజర్ ప్రవీణ్ కుమార్

తాండూర్ అక్టోబర్ 13, వార్త దీపిక న్యూస్ :

డైలీ యువర్ డిఎం తాండూర్ డిపోలో డయల్ యువర్ డిఎం కార్యక్రమం ప్రయాణికుల సమస్యలపై ఫోన్ ఇన్ ప్రోగ్రామ్ నిర్వహిస్తామని డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. తాండూరు ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం బుధవారం ఉదయం డైలీ డిఎం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. డిపో పరిధిలో నీ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు బస్సుల రాకపోకలు వేళలు సర్వీసుల పెంపు ఇతర రవాణా సంబంధిత సమాచారం కొరకు ప్రయాణికులు నేరుగా బియ్యంతో మాట్లాడి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. బుధవారం ఉదయం 11.గంటల నుండి మధ్యాహ్నం 12. గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ప్రయాణికులు 9063469572 ఈ నెంబర్కు ఫోన్ చేసి తమ ఫిర్యాదులు సలహాలు సూచనలు తెలపాలని తాండూర్ డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.



దేవి నవరాత్రి ఉత్సవాల్లో భజన పోటీలు



జహీరాబాద్, అక్టోబర్ 13, వార్త దీపిక న్యూస్ :

దసరా పండుగను పురస్కరించుకొని జహీరాబాద్ పట్టణంలోని భవాని మందిర్ లో దేవి నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా నవరాత్రి ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ ముఖ్యఅతిథిగా పాల్గొని, భవాని భజన మండలి వారు నిర్వహిస్తున్న భజన పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేవి నవరాత్రులు భక్తి, ఆధ్యాత్మికత, ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. నవరాత్రుల సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. భజన పోటీలు భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. 4భవాని భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ భజన పోటీలు భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని ఆయన తెలిపారు. ఇలాంటి ధార్మిక, సంస్కృతిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. దేవి నవరాత్రులు ప్రారంభమైన శుభ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ ముందస్తుగా దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆనందోత్సవాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. భక్తి, సంప్రదాయం, సామాజిక ఐక్యతను చాటి చెప్పే దేవి నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మంకల్ సుభాష్, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ రంగా అరుణ్, స్థానిక నాయకులు శ్రీకాంత్ రెడ్డి, సతీష్, మహేష్, భవాని భజన మండలి నిర్వాహకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ వైర్ల మంటలకు ఇల్లు దగ్ధం

ఆదుకోవాలని తహశీల్దార్

తాండూర్ అక్టోబర్ 13, వార్త దీపిక న్యూస్ :

తాండూర్ నియోజకవర్గంలోని యాలాల్ మండల పరిధిలోని కుండలు చేసుకొని కుటుంబాన్ని పోషించుకునే కుమ్మరి కుటుంబంపై విద్యుత్ వైర్లు కొంపటి రాజేశాయి. మంటలు ఇంటిని తాకడంతో బొగ్గు భూడిద పాలు అయ్యాయి. గ్రామానికి చెందిన కుమ్మరి బుచ్చమ్మ నివాసముంటున్న ఇంటి పైనుంచి వెళ్లే విద్యుత్ వైర్లు ఒకదానితో ఒకటి తగిలి పంటలు రేగాయి. నిప్పురవ్వలు ఇంటిపై పడటంతో ఇంటిపై ఉన్న కాగితాలపై మంటలు వేగంగా వ్యాపించి ఇంటి వాసాలను అంటుకున్నాయి. క్షణాల్లోనే ఇల్లంతా దగ్ధంమైపోయింది. ఇల్లు దగ్ధమై తీవ్రంగా నష్టపోయిన తనకు ప్రభుత్వపరంగా నష్ట పరిహారం అందించాలని, తహశీల్దార్ ను కుటుంబ సభ్యులు కోరారు.



కొల్లూరులో మహిళా శక్తి భవనానికి భూమి పూజ

ఝరాసంగం, అక్టోబర్ 13, వార్త దీపిక న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎంపి. నిధులనుండి మహిళా శక్తి భవన నిర్మాణ కార్యక్రమాన్ని మండలం కొల్లూరు గ్రామంలో మంగళవారం భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పెద్దలు వీరశెట్టి పాటిల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డప్పూరు సంగమేష్, సర్పంచ్ చింతలగట్టు శివరాజ్, సిసి మిట్టప్ప, కార్యదర్శి రవి,వార్డు సభ్యులు సి హెచ్ పారమ్మ మాణయ్య,వై నగేష్, సి ప్రకాష్, టి శారదమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ సి సుబాకర్, వివోఏ. మరియమ్మ, వివో. నాయకురాల్లు ఈశ్వరమ్మ, భాగ్యమ్మ పాటిల్, అనుషమ్మ,గ్రామ పెద్దలు నాయకులు బీరప్ప, కృష్ణ, సి డేవిడ్, సి నర్సింలు, ఈశ్వర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని భూమి పూజ శంకుస్థాపన చేశారు.





గుర్రాజు కుంట వద్ద కాలుష్య కల్లోలం.. కలెక్టర్ ఆగ్రహం!

- చింతలపూడిలో చెత్త డంపింగ్, దహనంపై కలెక్టర్ వెట్రి సెల్వి సీరియస్!

- - రోడ్డెక్కితే కంటికి కనిపించని ప్రయాణం.. విద్యార్థులు, ప్రజల నరకయాతన

- - తక్షణమే చెత్త తొలగించాలని మున్సిపల్ అధికారులకు అల్టిమేటం

వార్త దీపిక న్యూస్

చింతలపూడి – టి. నరసాపురం ప్రధాన రహదారిపై ఉన్న గుర్రాజు కుంట వద్ద మున్సిపాలిటీ అధికారులు వ్యవహరిస్తున్న తీరు పట్ల జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చెత్తను డంప్ చేయడమే కాకుండా, దానికి నిప్పు పెడుతున్న వైనంపై ఏలూరులో మున్సిపల్ అధికారులను తీవ్రంగా మందలించారు.

ప్రయాణికులు, విద్యార్థులకు నరకయాతన!

చింతలపూడి మున్సిపాలిటీ పరిధిలో సేకరిస్తున్న చెత్తను ట్రాక్టర్ల ద్వారా ఏకంగా గుర్రాజు కుంట వద్దే పడేస్తున్నారు. దీనికి తోడు చికెన్ వ్యర్థాలు, వ్యవసాయ వ్యర్థాలు, పాత ఇళ్ల శిథిలాలను కూడా ఇక్కడే పారబోస్తున్నారు. ఈ చెత్తకు నిప్పు పెడుతుండటంతో దట్టమైన పొగలు అలుముకుని, ఈ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు రోడ్డే కనిపించని పరిస్థితి నెలకొంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే స్కూల్ బస్సుల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు, చెరువు నీరు పూర్తిగా కలుషితం కావడంతో మూగజీవాలు, పశువులకు తాగునీరు కరవైందని సామాజిక కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు.

జీడబ్ల్యూటీ (గ్రీవాన్స్) ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం

ఎవరైనా ఫిర్యాదు చేస్తే మొక్కుబడిగా చెత్తకు నిప్పు పెట్టడం, లేదంటే జేసీబీలతో చెరువులోకి చెత్తను నెట్టేసి చేతులు దులుపుకోవడం అధికారులకు పరిపాటిగా మారింది. మరుసటి రోజు నుంచి మళ్లీ అదే తంతు కొనసాగుతుండటంతో... టి. నరసాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్తలు ఈ అక్రమ డంపింగ్‌పై పక్కా ఫోటో ఆధారాలతో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వినికి నేరుగా కలిసి ఫిర్యాదు చేశారు.

షెడ్డు ఉన్నా.. దందాలన్నీ నిబంధనల విరుద్ధమే!

కాగితాలపై మాత్రం 'చెత్త నుంచి వర్మీ కంపోస్ట్ తయారు చేస్తున్నామని, ప్రత్యేకంగా షెడ్డు కూడా ఉందని' అధికారులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అటువంటి పనులేవీ జరగడం లేదని తేలింది. పర్యావరణానికి తీవ్ర హాని తలపెట్టేలా వ్యవహరించడం సరైంది కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. వెంటనే అక్కడ ఉన్న చెత్తనంతటినీ తొలగించి, తక్షణమే పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఇకపై కూడా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠినమైన క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.





ఎన్.జి.టి ని ఆశ్రయిస్తాం: ఎస్.డి. నాసర్ పాషా

ఇప్పటికైనా చింతలపూడి మున్సిపల్ అధికారులు కళ్లు తెరిచి గుర్రాజు కుంట చెరువు వద్ద చెత్త డంపింగ్‌ను పూర్తిగా నిలిపివేయాలని, దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సామాజిక కార్యకర్త ఎస్.డి. నాసర్ పాషా డిమాండ్ చేశారు. ఎవరైనా ఇక్కడ చెత్త వేస్తే సహించేది లేదని, అధికారులు తమ వైఖరి మార్చుకోకపోతే జాతీయ హరిత ట్రైబ్యునల్ ను ఆశ్రయించడానికి కూడా వెనుకాడబోమని ఆయన విలేకరుల సమావేశంలో హెచ్చరించారు.

నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా

రూ.2 కోట్లతో మున్సిపల్ ఇండోర్ స్టేడియం ప్రారంభం

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

వార్త దీపిక న్యూస్

తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని గణేష్ నగర్లో ఎమ్మెల్యే సొంత నిధులు, దాతల విరాళాలతో కలిపి సుమారు రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించిన మున్సిపల్ ఇండోర్ స్టేడియాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో కలిసి ఆయన ప్రారంభించారు. తొలుత అక్కడి లేబర్ అడ్డా కార్యాలయాన్ని కూడా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పట్టణంలో మౌలిక సదుపాయి వివరించారు. షటిల్ కోర్టు ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఆర్డీవో సూర్యారావు ఒక జట్టుగా, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ మరో జట్టుగా ఏర్పడి కొద్దిసేపు షటిల్ బ్యాడ్మింటన్ ఆడారు. నాయకులు, ఉన్నతాధికారులు ఆటలో ఉత్సాహంగా పాల్గొనడంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే అధికారులు, ప్రజాప్రతినిధులు క్రీడా మైదానంలో సరదాగా కొంతసేపు ఆటలాడుతూ జోష్ నింపటం విశేషం. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ, ఆర్డీవో ఎం. సూర్యారావు, తహసీల్దార్, సునీల్ కుమార్ , కమిషనర్ ఏసుబాబు,పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

బాపట్ల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా దొనేపూడి దేవరాజు

మున్సిపల్ ఎన్నికల నగరాతో జోష్ అందుకున్న

బాపట్ల కాంగ్రెస్ సైన్యం...

వార్త దీపిక న్యూస్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి జనరల్ సెక్రెటరీ గంటా అంజిబాబు కాంగ్రెస్ పార్టీ బాపట్ల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిని వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ బాపట్ల పట్టణ అధ్యక్షులు ధోనేపూడి దేవరాజు బాపట్ల మున్సిపల్ చైర్మన్ రేస్ లో కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్నారని మీడియాకి అంజిబాబు వెల్లడించారు. గంట గంటకు వార్డులో పర్యటిస్తాం వార్డు సమస్యలు తెలుసుకొని ప్రజల వద్ద నిలబడతామన్నారు. 44 వార్డులలో అభ్యర్థులను ఇప్పటికే ముమ్మరం చేసినట్లు అంజిబాబు తెలియజేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బాపట్ల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి దోనేపూడి దేవరాజును నిలబెడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి జనరల్ సెక్రటరీ గంట అంజిబాబు తెలియజేశారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో 44 వార్డుల నుండి అభ్యర్థులు పోటీకి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. ప్రజా రంజకమైన పాలన కాంగ్రెస్ పార్టీలోనే జరుగుతుందని అంజిబాబు తెలిపారు. దోచుకునే పార్టీ మరియు ధనవంతుల పార్టీ తమది కాదని తమ పార్టీ సామాన్యులతో కూడిన పార్టీ అని ఆయన తెలియజేశారు. 44 వార్డులలో ప్రతిరోజు పర్యటిస్తూ వార్డు సమస్యలను అజెండాగా పెట్టుకొని ప్రజల వద్ద నిలబడతామని ప్రజలకు అంజిబాబు విజ్ఞప్తి చేశారు. పేదల కోసం అనునిత్యం ఢిల్లీలో పోరాడుతున్న రాహుల్ గాంధీని ప్రజలందరూ గమనించాలని అంజిబాబు తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండాని రెపరెపలాడించటమే ధ్యేయంగా పనిచేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తాడికొండ వెంకటేశ్వరరావు, సంతనూతలపాడు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సుధాకర్, నగేష్, బక్కా రోశయ్య, శీలం సాగర్ దోనెపూడి రవి పాల్గొన్నారు.



బాపట్ల పాత బస్టాండ్‌లో ప్రయాణికుల నరకయాతన.. పట్టించుకోని పాలకుల తీరుపై ప్రజల ఆగ్రహం!

- జిల్లా కేంద్రంగా మారినా మారని దుస్థితి

- కనీస వసతులు కరువవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

- ఎన్నికల హామీలకే పరిమితమవుతున్న నాయకులు

వార్త దీపిక న్యూస్

"ప్రజల అవసరాలను గుర్తించినవారే అసలైన నాయకులు" అనే నానుడి బాపట్ల పట్టణంలో నీరుగారిపోతోంది. బాపట్ల జిల్లా కేంద్రంగా రూపాంతరం చెందినా, ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాలు, మౌలిక వసతుల పరిస్థితి మాత్రం ఎక్కడి గొగ్గెర అక్కడే అన్నచందంగా మారింది. ముఖ్యంగా బాపట్ల పాత బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే ఈ రద్దీ ప్రాంతంలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు.అధికారుల, ప్రజాప్రతినిధుల మౌనంపై విమర్శలు పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా చూస్తున్నా అధికారులైనా, ఇటు ప్రజాప్రతినిధులైనా స్పందించకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల సమయం వస్తే చాలు ఇంటింటికీ తిరుగుతూ హామీల వర్షం కురిపించే నేతలు.. గెలిచాక మాత్రం ప్రజలను కేవలం ఓటర్లుగానే చూస్తున్నారే తప్ప, ఇచ్చిన వాగ్దానాలను విస్మరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు "సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం.. అభివృద్ధి చేసి చూపుతాం" అని గొప్పలు చెప్పే నాయకులు, ఆ తర్వాత ఆ సమస్యలను గాలికొదిలేస్తున్నారని మండిపడుతున్నారు.పేరుకే జిల్లా కేంద్రం.. కనీస వసతులు శూన్యం బాపట్లను జిల్లా కేంద్రంగా ప్రకటించి అభివృద్ధి చేస్తామంటున్నా, క్షేత్రస్థాయిలో ఆచరణ మాత్రం శూన్యంగా ఉంది. పాత బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో కనీస సదుపాయాలు కరువవడంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. "మేము ఎప్పటికీ ఈ సమస్యలతోనే ఇలాగే మగ్గిపోవాలా? మా బాధలను పట్టించుకునే నాథుడే లేడా?" అంటూ పట్టణ ప్రజలు నిలదీస్తున్నారు.
?శాశ్వత పరిష్కారమే ధ్యేయం కావాలికేవలం తాత్కాలిక ప్రకటనలు, హడావుడి పనులతో కాలం వెళ్లదీయకుండా.. ప్రజా సమస్యలపై నిజమైన చిత్తశుద్ధితో శాశ్వత పరిష్కార మార్గం చూపినవారే ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా బాపట్ల జిల్లా మరియు పట్టణ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి పాత బస్టాండ్ వద్ద నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



పిఆర్టీయూ జిల్లా నూతన కార్యవర్గం

సంగారెడ్డి అక్టోబర్ 13, వార్త దిపీక న్యూస్ :

తెలంగాణ పిఆర్టీయూ జిల్లా నూతన కార్యవర్గం సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా అధ్యక్షుడిగా మాణయ్య, ప్రధాన కార్యదర్శిగా విఠల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, రాములు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ తులసీ రాంరాథోడ్, అసోసియేషన్ సభ్యులుగా శ్రీధర్, మల్లయ్య, వరప్రసాద్, దేవేందర్, శ్రీనివాస్, మల్లేశం, రగ్య, శ్రీనివాస్, హరి సింగ్, పి.వి.ఎన్.రెడ్డిలు నూతనంగా ఎన్నికైన పిఆర్టీయూ జిల్లా కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.



అన్నపూర్ణాదేవిగా ముత్యాలమ్మ దర్శనం

సహస్ర కుంకుమార్చన.. భక్తులకు ప్రసాద వితరణ

వార్త దిపీక న్యూస్



తాడేపల్లిగూడెం పట్టణంలోని ముత్యాలాం బపురంలో కొలువైన ముత్యాలమ్మ అమ్మ వారి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవా లు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసా గుతు న్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజైన మంగళవారం అమ్మవారు అన్నపూ ర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చా రు. ఈ సందర్భంగా అన్నంనేడి సత్యనా రాయణ దంపతుల ఆధ్వర్యంలో సహస్ర కుంకు మార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహి ంచారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. తదుపరి పెంట పాడుకు చెందిన బాలాజీ భజన బృందం సభ్యులు నిర్వహించిన భజన కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మికానం దంలో ముంచెత్తింది. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం భక్తిభావంతో పరవశించింది. ధర్మకర్తల మండలి చైర్మన్ అన్నంనేడి శ్రీని వాసరావు, ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో, కార్యనిర్వహణాధికారి పి. హరే రామ ప్రసాద్ పర్యవేక్షణలో ఉత్సవ కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నారు.

ఇంజినీరింగ్, సైన్స్ కోర్సులతో ఉజ్వల భవిష్యత్

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

ఏపీ నిట్ డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డాక్టర్ సందీప్

వార్త దిపీక న్యూస్



ఇంజినీరింగ్, సైన్స్ కోర్సులను అభ్యసిం చడం ద్వారా విద్యార్థులకు విస్తృతమైన ఉపాధి, పరిశోధన అవకాశాలు లభిస్తా యని ఏపీ నిట్ డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డాక్టర్ వి.సందీప్ తెలిపా రు. విద్యార్థులు తమ ఆసక్తి, నైపుణ్యాలకు అనుగుణంగా లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత విద్యలో రాణించాలని సూచించా రు. జవహర్ నవోదయ విద్యాలయానికి (పెదవేగి) చెందిన 55 మంది ఇంటర్మీడి యట్ విద్యార్థులు మంగళవారం ఏపీ నిట్ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భ ంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో ఇంజినీరిం గ్, సైన్స్ విద్యకు ఉన్న ప్రాధాన్యాన్ని తెలియజేశారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. నూతన ఆవిష్కరణలు, పరిశోధనలపై ఆసక్తి పెంచుకోవాలని, అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాతీయ స్థాయి విద్యాసంస్థలను సందర్శించడం వల్ల విద్యార్థులకు ఉన్నత విద్యా విధానాలు, ప్రయోగశాలలు, పరిశోధనలపై ప్రత్యక్ష అవగాహన కలుగుతుందని,ఇటువంటి పర్యటనలు విద్యార్థుల ఆలోచనా పరిధిని విస్తృతం చేసేందుకు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. అనంతరం విద్యార్థులు నిట్ ప్రాంగణంలోని ఇండోర్ స్టేడియం, ప్రయోగశాలలు, గ్రంథాలయం, వర్క్‌షాప్‌లను సందర్శించారు. అక్కడి సౌకర్యాలను పరిశీలించడంతోపాటు వివిధ యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రావు, కుమారి, శ్రీకాంత్, జలజ, దక్షిత తదితరులు పాల్గొన్నారు.

పోలవరం ప్యాకేజీ కుంభకోణం: దొంగలపై చర్యలు ఎప్పుడు?

- అధికారుల వివక్షపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ తీవ్ర ఆగ్రహం

- - సాధారణ ఉద్యోగులపై ఒక న్యాయం.. ఉన్నతాధికారులపై మరో న్యాయమా?

వార్త దిపీక న్యూస్

పోలవరం ప్రాజెక్టు భూ సేకరణ మరియు పునరావాస (ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీ నిధుల్లో భారీ అక్రమాలు జరిగాయని, అసలైన ఆదివాసీలకు దక్కాల్సిన పరిహారాన్ని గిరిజనేతరులకు దోచిపెట్టారని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మండిపడ్డారు. దేవీపట్నం మండలం ఇందుకూరుపేటలో నిర్వహించిన ఆ సంఘం కార్యకర్తల సమావేశంలో ఆయన మాేకం దిగువ స్థాయి ఆదివాసీ ఉద్యోగులనే టార్గెట్ చేసి కేసులు పెడుతూ, అక్రమాేసిన నాన్-ట్రైబల్స్ నుండి రెవెన్యూ రికవరీ చట్టం కింద నగదును రికవరీ చేయాకిమినల్ కేసులు నమోదు చేయాలని, అర్హులైన అసలైన ఆదివాసీ భూ యజమానులకు వెంటనే పరిహారం చెల్లించి న్యాయం చేయాలని ప్రధాన డిమాండ్లను లేవనెత్తారు. ఈ సమావేశంలో బల్లెం గంగాభవాని, యాలగడ్డ నాగేశ్వరరావు, నరసయ్యమ్మ, నాగేశ్వరరావు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా దేవీ నవరాత్రులు

తాండూర్, అక్టోబర్ 13, వార్త దిపీక న్యూస్ :

అశ్వయుజ మాస ప్రారంభం, దేవీ శరణ్నవరాత్రుల సందర్భంగా బసవేశ్వర నగర్ లో వెలిసిన శ్రీ చెరువేంటిశ్వర దేవాలయంలో అమ్మవారి నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు బాల త్రిపుర దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. రెండో రోజు గాయత్రీ దేవి అవతారం, మూడో రోజు గాయత్రీ దేవి అవతారంలో అమ్మవారిని పూజిస్తూ అభిషేకం ధూప దీప నైవేద్యాలతోపాటు, శ్రీ చక్ర కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ నగర మున్సిపల్ చైర్ పర్సన్ పి.నీరజా బాల్ రెడ్డి దంపతులతో సమేతంగా హాజరై శ్రీ చరివేంటీశ్వర స్వామిని దర్శించుకుని దేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం కాలనీ మహిళలందరు కలిసి లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం చేశారు. అంతకుముందు చైర్మన్ నీరజ బాల్ రెడ్డతో కలిసి పూలతో చక్కగా అలంకరించిన బతుకమ్మను పూజించుకున్నారు. బతకమ్మ సంబరాలు, ఆటపాటలతో చేరింతలతో ఉత్సాహంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలని భక్తులతో పాటు, ఆలయ కమిటీ పెద్దలు అధ్యక్షులు వాలి శాంతు కుమార్ పాల్గొన్నారు.కార్యదర్శి జొన్నల బసవరాజు పర్యవేక్షణలో నవరాత్రి కార్యక్రమాలు జరుగుతున్నాయి.
కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఆలయంలో దేవిశరన్న నవరాత్రులను వైభవంగా నిర్వహించాలని, కాలనీ భక్తులందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని, సహకరించి విజయవంతం చేయాలని కోరారు.









జీర్లపల్లిలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లు

ఝరాసంగం, అక్టోబర్ వార్త దిపీక న్యూస్ :

బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఝారసంగం మండలం జీర్లపల్లి గ్రామంలో పండుగ ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పండుగ రోజు గ్రామంలోని ఆడపడుచులు, చిన్నారులు, పెద్దలు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు.ఇందులో భాగంగా బతుకమ్మ పండుగ నిర్వహించే మైదానాన్ని శుభ్రం చేయిస్తూ, చదును చేసే పనులతో పాటు మైదానంలోని లైట్ల మరమ్మతులు చేయిస్తున్నారు. పండుగ రోజు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ ప్రజలందరూ సంతోషంగా ప్రశాంత వాతావరణంలో బతుకమ్మ పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపడుతున్నట్లు బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ అమరేశ్వరి శివమణి తెలిపారు. పండుగకు వచ్చే ప్రతి ఒక్కరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.
బతుకమ్మ పండుగను గ్రామ ప్రజలందరూ ఐక్యంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.



గ్రామ ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించాలి

సర్పంచ్ కుమ్మరి రాజేశ్వరి గోపాల్

ఝరాసంగం, అక్టోబర్ 13, వార్త దిపీక న్యూస్ :

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో గ్రామ ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించాలని గినియార్‌పల్లి గ్రామ సర్పంచ్ కుమ్మరి రాజేశ్వరి గోపాల్ విజ్ఞప్తి చేశారు.గ్రామంలో భవిష్యత్తులో తాగునీటి కొరత ఏర్పడకుండా ప్రతి ఒక్కరు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. అవసరమైన మేరకే నీటిని వినియోగిస్తూ, నీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా తాగునీటిని ఇతర పనులకు వృథా చేయకుండా జాగ్రత్త పడాలని, నీటి ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నీటిని పొదుపు చేయడం ద్వారా రాబోయే రోజుల్లో ఎదురయ్యే నీటి సమస్యలను అధిగమించవచ్చని పేర్కొన్నారు. చుక్క చుక్క నీరు, మన గ్రామ ఊపిరి. నీటిని కాపాడుకుందాం -- మన గ్రామ భవిష్యత్తును రక్షించుకుందాం" అనే నినాదంతో గ్రామ ప్రజలందరూ నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని సర్పంచ్ కుమ్మరి రాజేశ్వరి గోపాల్ విజ్ఞప్తి చేశారు.



Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984